374) నాదరామక్రియ

ప॥ అతడు లోకోన్నతు డాదిమపురుషుడు అన్నిటాను పరిపూర్ణుడు।
చతురు డితడే రక్షించగలవాడు శరుణనిబ్రదకవో వోమనసా॥

**********************************************************************************************



**********************************************************************************************

చ॥ మరుతండ్రిజూచినమంచికన్నులు మరొకరి జూచిననింపౌనా।
సిరివరునామమునొడిగిననోరను చిక్కినపేరులు యితవౌనా।
పరమాత్ముదలచినమనసులోపలను పరుల దలచితే నొడబడునా।
కరుణానిధిపుణ్యకథలువిరినచెవుల కడలసుద్దులు వినసమ్మతించునా॥

చ॥ నరహరిబూజించినయట్టికరములు నరులసేవసేయ నరుహములా।
మురహరు శరణనిమొక్కినశిరసున మూఢులకు మొక్క నుచితములా।
హరిమందిరమునకరిగెడుపదములు అధములిండ్లకేగగ నలవడునా।
పురుషోత్తము లాంఛనము మోచినమేను భువిహీన వృత్తికి బొసగీనా॥

చ॥ గోవిందుడే దిక్కై వుండఘనులకు కొలిపీనా దేవాంరంబులు।
భువల్లభుదెస బుట్టినజ్ఞానము పొంది వేరొకట నిలిచీనా।
శ్రీవేంకటపతిపై బడినభక్తిచెలులపై నునుపగ దగవవునా।
దేవకీనందను డితనిదాసుల దెలియగ జడులకు చరమయ్యీనా॥